# ఆస్తి

### సురాసర్మ

ఆ వేళ నర్మద ఆఫీసుకు రాగానే టేబుల్ మీద వున్న సుధీర్ శుభలేఖ, అందువెంట వచ్చిన వుత్తరం చూసి మొదట విస్మేష్టురాలైంది. వుత్తరం చదివిందో లేదో వెంటనే దుఃఖించకుండా వుండలేకపోయింది.

''అక్కా నీకేంభయంలేదు. నువ్వులేనిదే నేనసలు పెళ్లి చేసుకోను. పెళ్లికొడుకుని నేనేకదా. అమ్మకూ నాన్నకూ నచ్చచెబుతాను. నువ్వుమాత్రం తప్పకుండా రావాలి.''

ఆ మాటలు చదివి వుండబట్టలేక దుఃఖించింది నర్మద. తన అనుంగు తమ్ముడు సుధీర్, తను మంచి చేసినా చెడ్డచేసినా తనను సమర్థించే వాడు సుధీర్. తమ తల్లిదండ్రుల కన్నా తననే మిన్నగా ప్రేమిస్తుండే వాడు సుధీర్. అలాంటివాడి పెళ్లి తను లేకుండా— తన ముద్దు ముచ్చట్లకు దూరంగా జరగాలన్న మాట. సుధీర్ ఆహ్వానించవచ్చు. కానీ తను వెళ్లటం మాత్రం మాములు విషయం కాదు. పెద్దగొడవలవుతాయి. అందరి కళ్ళూ తనవే హీనంగా చూస్తాయి.

నిజమే. జీవితంలో తను చేసింది తప్పే. తను కావాలని కోరుకునే చేసిందాతప్పు. చందూ గారిని తన జీవితంలోకి ఆహ్వానించటమే ఆ తప్పు. చందూతో తను విచ్చలవిడిగా వుండిపోవటమే ఆ తప్పు. అందుకు తనేం చెయ్యగలదు ? తనకూ అందరిలాగే వయసూ కోర్కెలూ వుండటం ప్రకృతి సహజమే. అందుకే తన వారందరూ దూరమైనా— సరేనమకొంది నర్మద. జీవితంలో తనకు మిగిలిన ఆప్తులు చందూ, వహీదా, సుధీర్ అనుకొంది.

* * *

ఎనిమిది మంది సంతానం గల ఇల్లు వారిది. తండ్రి నాగేశంగారు ఓ స్కూల్ హెడ్‌మాష్టరు. తల్లి చానమ్మ బొత్తిగా చదువులేని ఛాందసురాలు. ప్రభుత్వం వారు ఎంత నెత్తీనోరూ కొట్టుకొని వాపోతున్నా ''మాదేముంది ? అంతా ఆ భగవంతుడే యిస్తున్నాడు'' అనే అనేక సంసారాల్లో వాళ్లదీ ఒకటి మొదట భగవంతుడి మీదికి తోసి సులభంగా తప్పకొన్నా— తప్పేమిటో వూబిలోకి దిగబడిపోతేగాని తెలిసిరాదు మరి. ఎనిమిదిమందీ ఎదిగొచ్చేసరికి అసలు భీభత్సవం ప్రారంభమైంది.

నాగేశంగారికి ఏ నాలుగునెలల కొకసారోగాని జీతం డబ్బులు చేతికిరావు మాటికి నెలకు పది రూపాయల వడ్డీతో అప్పలు తెచ్చి సంసారాన్ని సాగదీస్తుండేవాడు. ఖాతా పట్టులో కూడ వడ్డీ కట్టి జమకట్టవలసి వచ్చేది. ఇంట్లో ఎప్పుడు తిన్నా పొట్టి పచ్చడికూడు, నీళ్లమజ్జిగ తప్ప, వారు పుష్టికరమైన ఆహారమంటూ ఏనాడూ కళ్లజూసేవారు కాదు ఫలితంగా రోగాలు, రొష్టులు నిరంతరం ఏదో వో రూపంలో ప్రత్యక్షమవుతోండేవి. వారికి పదకొండు మంది మొత్తం సంతానం. కానీ ముగ్గురు పిల్లలు బాగా ఎదిగొచ్చాకనే నిస్సహాయంగా మరణించారు. చానమ్మ పదకొండో సంతానం తర్వాత రోగిష్టి దానిలా సన్నబడి ఇక గర్భాలు ధరించటం మానేసి ఈ దేశాన్ని అప్పటి నుండీ రక్షిస్తోంది.

అయితే గుడ్డిలో మెల్ల అన్నట్టు నాగేశం గారు తన విద్యార్థులకు (వారు ఎంత బాగా రాసినా) మొదట మార్కులు వెయ్యకుండా బిగబట్టి మార్కులకోసం ట్యూషన్ చేరాలి అంటూ చాలామంది పిల్లలకు ఇంటివద్ద ట్యూషన్ చెబుతూ కొంతకు కొంత గడిస్తున్నా అవి రావణ కాష్టంలాటి అప్పులకు వడ్డీలకు చెల్లుబడి పోతూండేవి.

వాళ్ల ఇంట్లో ఎంత క్రమశిక్షణ లేకున్నా నాగేశంగారు పిల్లల చదువు విషయంలో మాత్రం కఠినంగా ఉండేవారు అందుకే వారందరికీ కాస్తో కూస్తో అయినా విద్య అబ్బింది

ఎనిమిది మందిలో మొదటి ఇద్దరూ మొగవారు వెంకట్రావుదు, సుందర్రావుడు, తర్వాత నర్మద, కావేరి, ఆ తర్వాత సుధీర్, తక్కిన ముగ్గురూ ఆడపిల్లలు

వెంకట్రావుడు, సుందర్రావుడూ ఇంటర్ కాగానే ఆర్ టీ, సీ లో గుమాస్తాగా నౌకరు, కండక్టర్‌గా నౌకరూ చేరిపోయారు. నర్మద ఇంటరు క్లాసులో పాసయింది తర్వాత చదువు తానంటే ''నావద్ద డబ్బులు లేవు చాల్లే ఆ చదువు'' అన్నారు నాగేశంగారు నర్మద అన్నయ్యల నడిగి చూసింది

''ఎందుకు నీకు డిగ్రీ చదువు? అంతకన్నా గొప్ప మొగుణ్ణి నాన్న తేగలడా నీకు ?''

నర్మద తన నేస్తం వహీదాతో చెప్పకొంది. ఆమె టైపులో చేరమని సలహా యిచ్చింది ''టైపు షార్ట్‌హ్యాండ్ అభ్యసించు ఎక్కడైనా వుద్యోగంలో చేరాకే డిగ్రీ కోర్సు చదవొచ్చు కదా ?'' అంది అలాగే చేరింది నర్మద రెండు మూడేళ్ల వ్యధిలో టైపు, షార్ట్‌హ్యాండ్ హైయర్ కట్టేసి పాసయింది అదృష్టంకొద్దీ రోజుల్లోనే కలక్టరేట్‌లో ఇంటర్వ్యూ వొచ్చి సెలెక్ట్ అయి వుద్యోగాన్ని సంపాదించేసింది— స్టెనోగా.

అయితే అది జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో చెయ్యాల్సిన వుద్యోగం. —తముండేది అరవై మైళ్ల దూరంలోని ఆత్మకూరులో. తనకు తోడెవరుంటారు. అనుకొంది అప్పుడు ''నేనున్నా నక్కా. నేను అక్కడే స్కూల్లో చేరేస్తాను. నీతో వుంటాను'' అన్నాడు ఎనిమిదో తరగతి చదువుతున్న తమ్ముడు సుధీర్. నర్మద ఆనందంతో వొప్పకొంది.

వహీదా అంతకు క్రితం సంవత్సరమే సేల్స్‌టాక్స్‌లో టైపిస్ట్‌గా సెలెక్టయి అక్కడ పనిచేస్తోంది. ఆమెకు వుత్తరం రాసుకొంది నర్మద. వహీదా ఎంతో సంతోషంతో స్వాగతం చెప్పింది మరు వుత్తరంలో.

నర్మద మరునాడే తమ్ముడు సుధీర్‌తో వచ్చేసింది. వహీదా బస్‌స్టాప్ వద్దకే వచ్చి తన యింటికి తీసుకెళ్లింది వాళ్లని వహీదాకు తల్లి, ఐదోతరగతి చదివే పదేళ్ల చెల్లెలు ఫరీదా వున్నారు. భర్త సివిల్ యింజినీరుగా అరబ్ ఎమిరేట్స్‌లో ఆరేళ్లమండీ పనిచేస్తున్నాడు. రెండు నెలల కోసారి ఐదేసివేల డ్రాఫ్టు వహీదా పేరుతో పంపిస్తుంటాడట. వాళ్లకు ఘోషాలు, చాదస్తాలు లేవు. ఇంటికి పరదాలు అవలేలేవు. నర్మద యివన్నీ తెలుసుకొని ఎంతో ఆనందించింది.

''అదృష్టవంతురాలివే వహీదా'' అంది.

నవ్వింది అందుకు వహీదా జాలిగా.

''ఎందుకే ఈ అదృష్టాలు. గురజాడ అప్పారావుగారేమన్నారో తెలుసా? అరసావుగింజలు అరిగించుకోలేని మన కడుపుకు ఎందుకిన్ని అష్టైశ్వర్యాలు అన్నారు. భర్త చెంత లేక పోయాక ఎన్ని అదృష్టాలుండి ఏం ప్రయోజనం చెప్పు. పట్టెడు మెతుకులతో తృప్తిపడే పేద వాడికుండే ఆనందం ఈ ఐశ్వర్యాల్లో లేవంటాడు గాలిబ్ .''

''మరి నీ భర్త అన్నేసి వేలు పంపిస్తూ వుండికూడా నువ్వి టైపిస్టు వుద్యోగం ఎందుకు చేస్తున్నట్టు ?''

''నా స్వతంత్రం నాకుండాలి'' అరమోడ్పు కన్నుల్లో గర్వం పొంగిస్తూ అంది వహీదా.

* * *

ఆ మరునాడే కలెక్టరేటుకు వెళ్లి జాయినింగ్ రిపోర్టిచ్చింది నర్మద సుధీర్‌ను హైస్కూల్లో చేర్పించింది ఓ రెండు గదుల ఇంటిని అద్దెకు తీసుకొని యింట్లో చేరిపోయింది. వుదయం పదింటికి యింత అన్నం కూరలు చేసిపడెయ్యటం, మధ్యాన్నానికింత టిఫిన్ చేసుకోడం, ఇంటికి తాళం వేసుకుని సుధీర్ స్కూలుకి తన ఆఫీసుకి బయలుదేరి వెళ్లటం. సాయంత్రానికి గూడు చేరుకోడం. మళ్లీ యింత వంటకు పడేసి సుధీర్‌కి పాఠాలు చెబుతూ కూర్చోటం యాంత్రికంగా అలవాటయినా వహీదాలాగే

తన స్వతంత్రత తను పొందినట్టు ఫీల్ కాజొచ్చింది.

"వహీదా భర్తలాగే సుధీర్ ని కూడా ఇంజినీరింగ్ చదివిస్తే ఓ ఇంజినీరవుతాడు. అతడిలాగే విదేశాలకువెళ్లే అవకాశం దొరికించుకుంటే తన తండ్రి చేసిన అప్పులన్నీ తీరిపోతాయి. ఇంట్లో ఆడపిల్లలకు వివాహాలవుతాయి తమ కుటుంబపు దరిద్రం తుడిచిపెట్టుకుపోవచ్చు" అని తలపోయసాగింది.

అనుకున్నట్టే సుధీర్ స్కూల్లో కాంపోజిట్ తీసుకునేలా చేసింది. స్పెషల్ కోచింగ్ యిస్తూ పోయింది. నాలుగేళ్లు అనుకోకుండా గడిచిపోయాయి. సుధీర్ ఇంటర్ లో ఫస్టుక్లాసులో పాసయిన ముగ్గురిలో తనూ ఒకడయ్యాడు నర్మద తమ్ముడ్నిచూసి గర్వించింది సెలవుల్లో ఇంటికి వెళ్లిన సుధీర్ తిరిగి అక్కవద్దకు వచ్చాడు.

"నాకు ఇంజినీరింగ్ లో సీటు వచ్చినట్టే నక్కా" అన్నాడు.

"అదెలాగురా ?" అంది నర్మద ఆశ్చర్యపోతూ.

"ఆయనెవరో మహేశ్వరంగారట మన దూరపు బంధువులేనట హైదరాబాదులో అదేదో వ్యాపారం చేస్తున్నాట్ట నాన్నతో అమ్మతో వచ్చి మాట్లాడాడు".

"సీటు ఇప్పిస్తాననా ?"

"సీటు ఇప్పించటమేకాదు నా చదువుకయ్యే ఖర్చంతా ఆయనే పెట్టుకొంటాట్ట, నాకు ఉద్యోగం కూడా ఆయనే యిప్పిస్తాడట వాళ్ల అమ్మాయిని చేసుకోవాలిట".

"అమ్మాయిని చూశావా నువ్వు ?"

"ఆయన వెంటే ఆయన భార్య, వాళ్ల అమ్మాయి కూడా వచ్చారు మనింటికి. ఆ అమ్మాయికి పన్నెండేళ్లుంటాయి పరికిణీ, జాకెట్టు వేసుకొంది బాగానే వుంటుంది "

"అయితె వొప్పుకున్నావా నువ్వు ?"

"నాదేవుందక్కా ? నాన్నా అమ్మా వొప్పుకొన్నారు నాన్న తనకేమో అప్పులున్నాయన్నారు. ఆయన పదివేల రూపాయలు తన సూటుకేసులోంచి తీసి నాన్న కిచ్చాడు అదేదో పత్రాలట. రాసుకొన్నారు యిద్దరూనూ "

"అలాగా . అయితే నువ్వు హైదరాబాద్ వెళ్లిపోతావన్న మాట " నర్మద అదో విధమైన విగులుతో అంది—తమ్ముడి వైపు చూస్తూ

"మరేం చెయ్యనక్కా వెళ్లాలిగా చదవాలంటే. " అన్నాడు సుధీర్ దిగులుగా అమాయకంగా "వెంటనే నన్ను సర్టిఫికెట్సు తీసుకు రమ్మన్నారాయన "

నర్మద తనలో తాను చాలాసేపు యోచించసాగింది.

"మరిక్కడ నీకు తోడెవరుంటారక్కా ?" అన్నాడు సుదీర్ జవాబు చెప్పలేదు నర్మద.

"అయితే నేను వెళ్లనులే అక్కా ఇక్కడే నీ దగ్గరుండి బియ్యే కట్టుకొంటాను" అన్నాడు సుధీర్ ఆమెకోసం ఏ సాహసానికైనా వెనుదియ్యనట్లు.

నవ్వింది జాలిగా నర్మద. "నాకేంరా ! వుండగల్నులే నువ్వే... బాగా చదివి ఇంజనీరువి కావాలని నా కోరిక. అలాగే వెళ్లు . అయితే అప్పుడప్పుడూ వొచ్చిపోతూవుండు వుత్తరాలు రాస్తూవుండు."

"తప్పకుండా అక్కా నాకసలు వాళ్లింట్లో వుండటం, హైదరాబాదు సిటీలో బస్సుల కార్ల మధ్య వెడుతూ చదువు సాగించటం అంటే ఏమిటోగా భయమవుతోంది నువ్వు ఇంజినీరింగ్ చదవాలన్నావు నన్ను. ఈ విధంగానైనా సీటు దొరుకుతోంది. నేను అందువల్లనే వెళ్లదలిచాను"

ఆ మరునాడే తమ్ముడి జేబులో వద్దంటున్నా ఐదువంద లుంచుతూ రైలెక్కించింది నర్మద. రైలు కదిలి వెళ్లిపోయాక చాలా కష్టంగా యింటికొచ్చి చీకట్లో కూర్చునేసింది

* * *

నర్మద వుద్యోగంలో చేరి నాలుగేళ్లవుతోంది. చేరినప్పుడు ఏడువందలతో ప్రారంభమైన జీతం క్రమంగా వెయ్యి దాటింది. మొదట్లో నాన్నకు నాలుగు వందలు మనిఆర్డర్ చేస్తూ క్రమంగా యిప్పుడు ఆరువందలు పంపుతోంది. జీతం తీసుకోగానే మనిఆర్డర్ ఫారం పూర్తిచేసి వాళ్లే కష్టంలో వున్నారో అని వెంటనే పంపడం నర్మద అలవాటు, ముఖ్యంగా



తన తండ్రి ఏ బాధలు పడతాడోనని జాలి. తన తండ్రికొచ్చే జీతం, ట్యూషన్ డబ్బులు పదిమంది వుండే ఆ సంసారాని కేమాత్రం చాలవు పైగా తన అన్నయ్యలు వెంకట్రావుడూ ఉంద్రావుడూ వివాహాలు చేసుకొని వేరే యిళ్లలో కాపురాలు వుంటున్నారు. తండ్రికి చిల్లిగవ్వకూడా యివ్వరు పెళ్లి కాకముందు కూడా సహం జీతం తిట్టుకొంటూ గొణుక్కొంటూ యిచ్చేవారు యిప్పుడదీ మానేశారు.

న్యాయంగా తన అన్నయ్యలు తన పెళ్లి చేసి తర్వాత వాళ్ల పెళ్లిళ్లు చేసుకోవలసింది. అలా చెయ్యలేదు వారు ఇరుగు పొరుగు బంధు వర్గం "చెల్లిలి పెళ్లి చెయ్యనిదే మీరెలా చేసుకొంటా"రని దెప్పిపొడిచినా వారు లక్ష్యపెట్ట లేదు "మేము సంపాదనపరులమయ్యాము మా పెళ్లి అయ్యాక ఆమె విషయం చూస్తాం" అన్నారు "మా చెల్లెలు యింకా చదువు కొంటోంది. ఆమె చదువయ్యేదాకా మేమెలా వూరుకోగలం" అన్నారు. నాగేశంగారు ఏమీ అనలేదు అదే మనుషులు మరితను ఇంటర్ పాసయి కాలేజిలో చేర్తానూ అంటే – "నీకన్నా ఎక్కువ చదువున్న భర్త దొరకటం ఎంత కష్టం" అంటూ తప్పుకొన్నారు

తన తలిదండ్రులు సైతం తను పంపే డబ్బులు తీసుకొంటున్నారేగానీ వాటిని ఏంజేస్తున్నారో – తన వివాహ విషయం మాత్రం పట్టించుకోవడంలేదు. ఎలా ?... ఎంతకాలమని తను వివాహం లేకుండా వొంటరి జీవితం గడపాలి ? ఎలా ఈ విషయం తన తలిదండ్రులకు తెలియజెయ్యడం ? తనై తను రాసుకొంటే ఏం బావుంటుంది. ఆ ఇంగితజ్ఞానం వారిలో వుండాలిగాని . తన అన్నయ్యలకు తన విషయమసలే బట్టదు. తాము మాత్రం వివాహాలు చేసుకొని బాధ్యతలన్నీ తండ్రిమీదకు నెట్టేసి వూరుకొన్నారు. ఎంత స్వార్థపరులు వాళ్లు అనుకొని చాలాసార్లు బాధపడింది.

*   *   *

సుధీర్ వెళ్లిపోయి రెండేళ్లవుతోంది ఉత్తరాలు మాత్రం రాస్తున్నాడు వాడు సెలవు లయితే వచ్చి ఒకే ఒక్కపూట మాత్రం వుండి ఏవో పనులున్నాయంటూ వెళ్లిపోతున్నాడు వాడు వాడు వెళ్లిపోయాక ఏదో వెర్రి కొట్టవచ్చినట్లవుతుంది ఇంతేనా తన జీవితం అనుకొంటుంది.

తను యు. డి. గ్రేడ్ స్టెనో. ఇంతకన్నా పై దశకు పోవడం ఎందుకైనా మంచిదనుకొని సమయాన్ని వృథా చెయ్యకుండా డిపార్ట్‌మెంటు పరీక్షలు ఒకొక్కటే కట్టి పాసవుతూ వచ్చింది సూపర్నెంటు ప్రమోషన్ కోసం జిల్లా కలెక్టర్ గారితో మనవి చేసుకొంది.

ఆయన యాభై దాటిన జంటిల్‌మన్ తనను ఆప్యాయంగా చూసి నవ్వి – "అవకాశం వచ్చినపుడు చూస్తాను" అన్నారు, అంటూ తనను ప్రశ్నార్థకంగా చూసి – లేచి వెళ్లిపోతూ – "నీ వయసు ముప్పయి దాటుతుందేమో కదా ఇంకా పెళ్లి చేసుకోవా ?" అన్నారు తనేం జవాబు చెప్పకుండా కనురెప్పలు వాల్చి కాలి బొటనవేలిని నేలకు మీటుతూ వుండిపోయింది ఆయన వెళ్లిపోయారు కానీ ఆయన అన్నమాట పాత రణాన్ని కత్తితో కెలికినట్లయింది.

నిజమే తనకు ముప్ఫయ్యేళ్లొచ్చాయి తను ఆరేళ్లుగా తన తండ్రికి వందలకు వందలు పంపుతోంది తనకు పెళ్లి చేసేస్తే తనముండి నెలనెలా చేతికొచ్చే ఈ ఆదాయం ఆగిపోతుందని తన వివాహ విషయమే పట్టించుకోకుండా వున్నాడా ?

ఏమిటి ఎట్లా తన జీవితానికి పరిష్కారం?

*   *   *

తనను ఒక ఆడిట్ సూపర్నెంటు సెలవు పెడితే ఆ సీటు చూసుకోమన్నారు ఆర్. డి. వో. గారు తాత్కాలికంగా! ఆడిట్ సెక్షన్ అంటే జిల్లా అంతా తిరుగుతుండాలి. పంచాయతీ బోర్డులు, జిల్లా పరిషత్తు, ట్రెజరీలు అన్నీ


# ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక ఇప్పటికి ఇంచుమించు ఏడు దశాబ్దాలుగా తెలుగువారికి సేవ చేస్తోంది.

విజయవాడ, హైదరాబాద్‌ల నుండి వెలువడుచున్నది.

తాజా వార్తలు, పక్షపాతం లేని వ్యాఖ్యలకి ఆంధ్రపత్రిక పెట్టింది పేరు.

ఇవి కాక అన్ని రకాల అభిరుచులనీ వంతృప్తిపరచే ఇతర శీర్షికలు ఎన్నో

మీరు ఆంధ్రపత్రికలో చదవగలరు !

★ మన సినిమాలు ★ డాక్టరు కబుర్లు ★ కలైడోస్కోపు కార్టూన్

★ దినవార ఫలాలు ★ పల్లెసీమ ★ శ్రీకృష్ణ భాగవతం

★ ఇది వారీ దృక్పథం ★ యుద్ధకాండ ★ వింత యధార్థం

★ ఇంకా — వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు

ఎప్పటికప్పుడు ఆంధ్రపత్రికలో సరికొత్త ఆకర్షణలు ప్రవేశపెడుతూనే ఉంటాము!

వెంటనే ఆంధ్రపత్రిక చందాదారుగా చేరండి !

తనిఖీ చేస్తుండాలి. నెలలో పదిహేనురోజులైనా క్యాంపులుంటాయి.

అప్పుడే చందుతో తనకు పరిచయం. ఎంత గొప్ప ఆకర్షణ వుంది చందూలో! అతడి నవ్వు, అతడి మాటలు తమాషాగా వుంటాయి. తనే చాలాసార్లు అతడి మొహంలోకి అలాగే చూస్తూ మాటలు పెట్టుకునేది. తన వునికిని గమనించాడేమో, నవ్వుతూ తనకు వివాహమైందనీ ఒక కుమారుడున్నాడనీ చెప్పుకున్నాడతడు.

చందూ ఎంత విజాయితీపరుడు అనిపించింది. "మీ అబ్బాయిని చూడాలండీ. మీరే ఇంతందంగా వున్నారు. మీ అబ్బాయెలావుంటాడో కూడా చూడాలి" అంది తను—చిలిపిగా చూస్తూ.

"దానికేం? ఓ సన్‌డే మా యింటికి రండి. మా ఆవిడ్నీ, మా అల్లరి వెధవనూ చూద్దురు గాని" అన్నాడతడు.

వాళ్ల ఆవిడ అంటేనే అదేదో ఈర్ష్య లాంటిది కల్గింది తనకు. ఇలాంటి మన్మథుడ్ని పొందాలంటే ఎన్ని జన్మల అదృష్టం కలిసి రావాలి ...

ఆ రోజు తమ ఆడిట్ పార్టీ కృష్ణాపురం ట్రెజరీ ఆఫీసు తనిఖీ చేసింది. కృష్ణాపురం ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో తమకు విడిది ఏర్పాటు చేశారు. తనకు మాత్రం వేరేగది ఏర్పాటు చేశారు. అది వెన్నెల రాత్రి. భోజనాలయ్యాయి. తక్కినవాళ్లు ఎనిమిదికాక ముందే ఆవులిస్తూ తమువులు వాల్చేశారు. చందూ మాత్రం వరండాలో కూర్చొని రీడర్స్ డైజెస్ట్ చదువుతున్నాడు — కాళ్లూపుకొంటూ.

"అలా ఏటివద్ద ఇసుకలో కూర్చొని వద్దాం కాసేపు" అంది నర్మద వొయ్యారంగా నిలబడి. చందూ చప్పున బుక్కు మూసేశాడు. రెండే క్షణాలు కళ్లు మూసుకొని యోచించాడు. మందహాసం చేస్తూ చప్పున లేచి — "పదండి" అన్నాడు. ఆ వెన్నెట్లో చాలా సేపే కబుర్లు చెప్పుకున్నారువారు. గదికి వచ్చేసరికి పదకొండయింది. చంద్రుదుడు మబ్బుల్లోకి పరుగులు తీస్తున్నాడు.

గెస్ట్‌హౌస్ చేరుకునేలోగా నర్మద మనసు పరిపరివిధాల ఆ చంద్రుడిలాగే పరుగులు తీస్తోంది. అతడితో కలిసి ఇలా నడిచి వస్తోంటే ఎంత గొప్ప అనుభూతి! ఈ వొంటరి బ్రతుకును చీల్చుకుని అతడితో అతడి కౌగిలిలో యిమిడిపోయే అవకాశమే కలిగితే ఎంతహాయి! ముప్ఫయేళ్ల ఈ కన్నె బ్రతుక్కి ఎంత రిలీఫ్. అతడి కొంగుల జుట్టుని అలా అలా నిమిరితే అతడి ఛాతీమీద మొహాన్ని బాధగా రుద్దేస్తూ ఈ దుఃఖాల్నీ బాధల్నీ అలా కొద్ది క్షణాలయినా మరిచిపోగలిగితే ..

"ఎక్కడికట్లా వెడుతున్నారు...వొచ్చేసింది మన గెస్ట్‌హౌస్" నర్మద కలలు ఆగిపోయాయి ఆ మాటలకి. బరువుగా నవ్వింది.

"అరెరె మనవాళ్లంతా గురకలు తీస్తున్నారే అప్పుడే... మరి నే వొస్తాను నర్మదగారూ. మీరు మీ గదిలోకెళ్లి గడియపెట్టుకోండి" అన్నాడతడు.

నర్మద నసుగుతూ "అలాగే" అంది. కానీ వెంటనే—

"ఏమిటో కొత్త చోటు... ఈ గదిలో... ఒంటరిగా... నిద్దేరాదు" అంది.

"అయితే పదండి మీకు నిద్ర వచ్చేవరకూ మీ గదిలోనే కూర్చుంటాను."

అతడు నవ్వుతూ వచ్చి సోఫాలో కూర్చొన్నాడు— జీరోలైటు కాంతిలో... నర్మద అతడి పక్కనే వచ్చి కూర్చొంది, పడకమీదికెళ్లి పడుకునేబదులు... మోకాళ్లు గొంతుక్కూర్చొని తల అందులో యిరికించి చేతులు కట్టుకుని కూర్చొంది.

చందూ నవ్వుతూ"వెళ్లి తలుపు గడియపెట్టిరండి" అన్నాడు మెల్లగా.

నర్మద నసుగుతూ. "ఏమిటో నాకు తెలీదు" అంది.

అతడే లేచి వెళ్లి చప్పుడు కాకుండా బోల్టు వేసి వచ్చి ఆవిడ చేతుల్ని స్పృశించాడు ఆ రాత్రంతా నర్మద జీవితంలో మరువలేని తొలి మధురానుభవాలతో గడిచిపోయింది.

*　　　*　　　*

అలాంటి రాత్రులు అతడికోసం చాలావాటిని ప్రత్యేకించింది నర్మద. ఈ జీవితాని కింకేమీ అక్కర్లేదు. అతడితో పొందే ఆ కొద్ది క్షణాల అమర సుఖం చాలు ననుకొంది నర్మద ఇన్నాళ్లూ ఇన్ని వృధా రాత్రులు ఎందుకు గడిపానా అనుకొంది నర్మద.


పెళ్లి చేసుకొని బోలెడు కట్నాలూ, మామూళ్లూ, మర్యాదలూ రాబట్టిన మొగుడితో సైతం ఇలాంటి మధురానుభూతి ఎక్కడ లభిస్తుంది అనిపించింది. బోలెడు కట్టుబాట్లు, కూచుంటే తప్పు లేస్తే తప్పు.

చందూలో ఎవరిలోనూ లేని ప్రత్యేకతల్ని గమనించింది నర్మద. అతడు తన నెన్నడూ చులకనగా చూడలేదు. స్త్రీల నెలా ఆరాధనా భావంతో గౌరవించాలో అతడి కొక్కడికేతెలుసు. తనతో గడిపే ఆ చీకటి ఏకాంతంలో సైతం అతడు "మీరు" అనే సంబోధిస్తాడు. యం. ఏ పాసయ్యాడతను. ఆసక్తితో మళ్లీ లిటరేచర్ కట్టి చదువుతున్నాడతడు. సెలవు దినాల్లో షెల్లీ, కీట్స్, వర్డ్స్‌వర్త్ కవితల్ని వినిపిస్తూంటాడతడు. తన జీవితానికీ దివ్యానుభూతి చాలునను కొందినర్మద. పెళ్లీ, సంసారం, పిల్లలూ, రోగాలూ రొష్టులు కన్నా ఈ జీవితమే హాయనిపించింది. అయితే లైంగికానుబంధంలో ప్రకృతి స్త్రీలో కొన్ని మార్పులూ, కష్టాలు కల్గించటం వల్ల నర్మద సైతం వాటిని ఎదుర్కోవలసి వొచ్చేది

తొలిసారి నెల తప్పినప్పుడు వహీదాతో చెప్పుకొంది నర్మద. వహీదా సానుభూతితో భుజం తట్టింది. డాక్టర్ వరలక్ష్మిగారి వద్దకు తీసుకుపోయింది. ఆవిడ సంగతులన్నీ చూచాయగా విని దయగా నవ్వారు. ఏవో టాబ్లెట్సు యిచ్చి ఇంజక్షన్ చేసి పరిస్థితిని మామూలుకు తెచ్చారు. ఇలా చాలాసార్లే ఎదుర్కోవాల్సి వచ్చింది నర్మదకు. ఎన్నిసార్లయినా డాక్టర్ వరలక్ష్మిగారు గౌరవాదరాలతో మందులిచ్చి తప్పిస్తుండేవారు. ధైర్యంచెప్పి పంపేవారు. ఒకరోజు వరలక్ష్మి గారితో దాపరికం లేకుండా అన్ని విషయాలూ చెప్పుకొంది నర్మద.

చందూ నర్మద వద్దకు తరుచు వస్తుండేవాడు. సంగతి తెలిసినప్పుడల్లా "ఇలాంటివి లోకానికి తెలీకుండా రహస్యంగా మరుగైపోవటం మన యిద్దరికీ క్షేమకరం నర్మదగారూ .." అనేవాడు.

నర్మద "అలాగే" అన్నట్టు తల వంచుకొని వుండిపోయేది.



"పోనీ మనిద్దరి ఈ బాంధవ్యాన్ని మాను కొని మామూలు స్నేహితుల్లా వుండిపోవటం వుచితమేమో. ." అనేవాడు ఒక్కోసారి.

అప్పుడు నర్మద వెంటనే అతడి చెయ్యి పట్టుకొని "వొద్దు. ఈ బాంధవ్యాన్ని ఆగి పోనివ్వద్దు" అని సందేశమిస్తున్నట్టు సున్నితంగా నొక్కేది. మొహం పక్కకు తిప్పుకొని చాటుగా కన్నీరు పెట్టుకునేది. చందూ అది భరించనట్టు ఆవిడ చేతుల్ని తీసుకొని "లేదులే. ఇలాగే వుండి పోదాం" అన్నట్లు ఆప్యాయంగా నిమిరేవాడు.

* * *

సుధీర్ ఇంజనీరింగ్ కోర్స్ నాలుగో సంవత్సరానికొచ్చాడు. ఇప్పుడు ప్రతి మూడు నెలలకొకసారి వచ్చి నాలుగైదు రోజులు వుండి వెడుతున్నాడు. రెండుమూడు తడవలు అతడు వచ్చినప్పుడు చందూ యింట్లో వుండటం చూశాడు. కొత్తలో ఎవరో ఏమో అనుకొన్నాడు కానీ ఒకతడవ "ఆయన ఎవరు, తరుచుగా ఎందుకొస్తుంటాడు" అన్నాడు సుధీర్.

నర్మద తన తమ్ముడికి ఎలా చెప్పాలోనని సందేహిస్తూ కొద్దిక్షణాలు నవ్వుతూవూరుకొండి పోయింది చివరకు "వారు చాలా మంచివారురా. వారొచ్చినప్పుడల్లా ఈ దిక్కుమాలిన వొంటరి జీవితానికి కాస్త రిలీఫ్‌గా వుంటుంది నాకు" అంది తమ్ముడి మొహంలోనికి కళ్లు పెట్టి ఆత్మీయతగా చూస్తూ.

నూనూగు మీసాల నూత్న యవ్వనంలో కొస్తున్న సుధీర్ అర్థం చేసుకొంటున్న వాడిలా మౌనంగా యోచిస్తూ వుండిపోయాడు. తర్వాత వచ్చినప్పుడు ఇక ఆ ప్రస్తావనే చెయ్యలేదు అతడు

మరొకవైపు యల్ టీ పరీక్షల కోసం చందూ సెలవుపెట్టి తిరుపతి వెళ్లిపోయాడు. అతడికా లిటరేచర్ పరీక్షలు అంత సరదా

"నేనొక నెలవరకూ కనిపించను" అన్నాడు నర్మదతో, వెళ్లేరోజున.

అతడేమో వెళ్లిపోయాడు కానీ నర్మద జీవితంలో అసలు భీభత్సం అప్పుడే ప్రారంభ మైంది ఆఫీసుకు సెలవుపెట్టి హాస్పిటల్‌లో అడ్మిట్ అయిపోయింది ఆమె వెంట వహీదా ఆమె తల్లిగారూ వున్నారు ఐదునెలల తర్వాత చెయ్యాల్సిన గర్భస్రావం కావడంతో నర్మద స్థితి ప్రమాదంలో పడిపోయింది ఒక వైపు సెలైన్ ఎక్కిస్తున్నారు మరో వైపు టెంపరేచర్ డౌన్ అవుతూంది పల్స్ దొరకటంలేదు. డాక్టర్ వరలక్ష్మమ్మగారు, నర్సులు తంటాలు పడుతున్నారు

"ఎలా వుంది మేడమ్" అని ప్రతి అర గంట కొకసారి ప్రశ్నిస్తూంది వహీదా

"మా ప్రయత్నాలు మేము చేస్తున్నాం. . ఫర్వాలేదు . వాళ్ల పేరెన్ట్స్‌కి టెలిగ్రామ్ చెయ్యి" అన్నారు డాక్టర్. సమయం రాత్రి పదకొండు ...

గుండెలు ధ్వనిస్తూ వహీదా తల్లిని పాయం తీసుకొని పోస్టాఫీసుకి వెళ్లి వెంటనే టెలిగ్రామ్ యిచ్చి వచ్చింది. వస్తూనే డాక్టర్‌ని ప్రశ్నించింది వహీదా.

"ఎలా వుంది మేడమ్..."

"ఇంక ఫర్వాలేదు. టెంపరేచర్ వస్తూంది. అయితే ఈవిడ బాగా దెబ్బతిన్నది. అనుకోని రక్తస్రావమైంది. ఒక నెల రోజులు బాగా పుష్టికరమైన ఆహారం తీసుకొంటూ రెస్టు తీసుకోవాలి" అన్నారావిడ.

"అలాగే మేడమ్..." అంది వహీదా.

* * *

తెల్లవారి తొమ్మిది గంటలకు నాగేశం గారూ, చానమ్మ, వెంకట్రావుడు, సుంద ర్రావుడు... వచ్చారు. నర్మద బెడ్డుమీద మగతగా పడుకొనివుంది ఆమె పక్కనే వహీదా, స్టూలు మీద ఆమె తల్లి కూర్చున్నారు.

"ఏమమ్మా ఎలా వుంది" అని ప్రశ్నించారు నాగేశంగారు

తండ్రివైపు అదో విధమైన బలహీనపు చూపు చూసింది నర్మద. వెంటనే మొహం పక్కకు తిప్పుకొంది విచారంగా. ఎవ్వరూ ఏం జవాబు చెప్పలేదు.

"ఏమిటే అసలు జబ్బేమిటే,?" అంది చానమ్మ నర్మద తలవైపు కూర్చుంటూ.

నర్మద తల్లి వొళ్లో మొహం పెట్టి నిశ్శబ్దంగా దుఃఖించింది.

అప్పుడే డాక్టర్ వరలక్ష్మిగారొచ్చారు అక్కడికి

లేచి నిల్చొని నమస్కారం చేసింది వహీదా వినయతతో

"నిన్న టెలిగ్రామ్ యిచ్చాను మేడమ్. వీరే నర్మద పేరెన్ట్స్ ... ఇప్పుడే వచ్చారు" అంది

"అసలు జబ్బేమిటి డాక్టర్‌గారూ .. వీళ్లెవరూ చెప్పరేమిటి ?" అంది చానమ్మ.

డాక్టర్ నవ్వారు అందుకు.

"ఏముందమ్మా! స్త్రీకి సహజంగా ఎదు రయ్యే ప్రమాదమే. మీ అమ్మాయికి ఐదునెలల గర్భం అబార్షన్ చెయ్యాల్సొచ్చింది."

"రామ రామ ఇదేం పాడ్యేకాలం దీనికి" అని చెవులు మూసుకున్నారు నాగేశంగారు.

"మా కొంపకు చెడబుట్టావుకదే పాపిష్టి దానా" అంటూ ఆక్రోశించింది చానమ్మ.

"వూళ్లోనే అయివుంటే నిన్ను ముక్కలు ముక్కలుగా నరికేసి వుండేవాడ్ని" అన్నాడు వెంకట్రావుడువురుముతూ.

"ఛీ ఛీ మా వంశానికే చెడ్డపేరు తెచ్చావు తుచ్ఛురాలా ." అన్నాడు సుందర్రావుడు

"నీ తర్వాత ముగ్గురు పెళ్ళి కావల్సి వాళ్లున్నారన్న జ్ఞానమైనా లేకపోయింది నీకు ?" అన్నాడు వెంకట్రావుడు.

నాగేశంగారు మాట్లాడలేదు "హయ్యో" అంటూ ముఖం చేతుల్లో దాచుకున్నారు...

వరలక్ష్మిగారు వారివైపు కోపంతోనూ సానుభూతితోనూ చూశారు రెండు క్షణాలు.

"ఆగండి. నేను చెబుతాను. నర్మద నా బిడ్డలాంటిది నాతో తన కుటుంబ విషయా లన్నీ చెప్పుకొంది."

"ఏం చెప్పుకొందమ్మా ? ఎవడితో నా వెధవ సంబంధముందని చెప్పుకొందా ?" అంది చానమ్మ...

"ఊఁ! ఆ విషయంకూడా చెప్పుకొంది."

"చెప్పుకుంటే మీరు బాగా దాన్ని ప్రోత్స హించారన్నమాట." అన్నారు నాగేశంగారు.

"ప్రోత్సహించలేదు. ఖండించలేదు. కానీ అలాంటి విషయాల్ని మానవతా దృష్టితో చూడటం మా వృత్తి ధర్మం"'

"పోనీ దాన్ని చివాట్లయినా పెట్టకూడదా మీరు ?" అన్నాడు వెంకట్రావుడు.

వరలక్ష్మిగారు అతడివైపు సూటిగా చూశారు.

"ఎవరు బాబూ నువ్వు? బహుశా మీరిద్దరూ నర్మదకు అన్నయ్యలేనా?" అన్నారు.

"అవును" అన్నాడు సుందర్రావుడు దర్పంగా.

"మీకెలా బుద్ధిలేదయ్యా? ఇరవై రెండేళ్ల చెల్లాయిని యింట్లో వుంచుకొని మీ పెళ్లిళ్లు మీరు చేసుకోటానికి ? ఈనాడు ఆమె నీతి నియమాల్ని గురించి మాట్లాడే నాలుకలు మీకెలా వున్నాయి ?? మీ స్వార్థం మీరు చూసుకొన్నారు ఆనాడు సిగ్గులేదూ మీకూ ??"

"నా బిడ్డలు వుద్యోగస్తులయ్యారు పెళ్లాడారు తప్పేమిటి ?" చానమ్మ అన్నది.

"తప్పులేదమ్మా మరి నీ బిడ్డ నర్మద కూడా వుద్యోగస్తురాలేకదా ?" అన్నారు వరలక్ష్మిగారు.

"అయినంత మాత్రాన నీతి తప్పటమేనా?" అన్నారు నాగేశంగారు.


"ఏమయ్యోయ్! ముసలాయనా ? అసలు నీతి అంటూ నీకు వుందా! అది చెప్పు మొదట ?" అంతవరకూ మిన్నకున్న వహీదా తల్లి నడుముమీద చెయ్యేసి చేతో దెప్పుతూ ప్రశ్నించింది.

"ఆగమ్మా నేను మాట్లాడతాను" అంటూ రెట్టించింది వహీదా.

"ఉద్యోగంలో చేరిన ఆరేళ్లనుండీ నెలనెలా తప్పకుండా ఆరొందలు ఏడొందలు పంపు కొంటోంది కదా ? ఈ వాళ నీతిని గురించి మాట్లాడుతున్న నీ కన్న కొడుకులే చిల్లికాణి యివ్వకుండా మీ ఖర్మానికి మిమ్మల్ని వొదిలారు కదా ? మీరెలాంటి కష్టాలు పడుతున్నారోనని

## "ధర్మపథం"

బులుసు వేంకటరమణయ్య




అహంకారం అనర్థానికి మూలం.

"విద్యా దదాతి వినయం" అంటారు పాండిత్యం ఎంత ఎక్కువగా ఉంటే, వినయంకూడా అంత ఎక్కువగా ఉండాలి అహంకారం ఉంటేమాత్రం అనర్థం తప్పదు

అతి పురాతనమైన కాలంలో పాండ్య దేశాన్ని పాలిస్తూ ఉండిన ఒక రాజునకు పండితులూ, కవులూ అంటే వల్లమాలిన గౌరవం. ఆయన ఆస్థానంలో గొప్ప పండిత కవులు ఉండేవారు. ఎవరైనా పండిత కవులు ఆస్థానానికి వస్తే వారిని ఆస్థాన కవులు పరీక్షించి, యోగ్యులని నిర్ణయిస్తేనే రాజు వారికి తగిన బహుమానాలిచ్చి గౌరవించేవాడు.

ఒకప్పుడు ఆ దేశంలో తీరని కరువు సంభవించింది. తిండికిలేక ప్రజలు ఇతర దేశాలకు పోతూ ఉండేవారు. ఆ నగరంలో ఒక శివాలయంలో ఉన్న ఒక పూజారి, ఆ వూరు విడిచి వెళ్లిపోవుటకు సిద్ధపడి, తాను పూజిస్తున్న శివునికి తన పరిస్థితి విన్నవించి, పోవుటకు అనుమతిని కోరాడు ఆ భక్తుని యెడల అభిమానంగల శివుడు అతనికి ధైర్యం చెప్పి కవిత్వం వ్రాసి యిచ్చి "దీన్ని రాజాగారి ఆస్థానంలో నీ కవితగా చదువు. ఆయన నీకు గొప్ప బహుమానం ఇస్తారు దానితో ఈ కరువు రోజులు గట్టెక్కించవచ్చు" అని చెప్పి, కవిత్వం వ్రాసి యిచ్చాడు పూజారి రాజాస్థానానికి వెళ్లి, ఆ కవిత్వం వినిపించాడు. అందులో "వనిత కేశపాశం సహజ పరిమళం గలది" అని వర్ణన ఉన్నది. ఆ ఆస్థానం ప్రధాన పండితుడైన నక్కీరుడు "ఇది తప్పు వనిత కేశాలకు సహజ పరిమళం ఉండదు" అని చెప్పాడు. ఆ పూజారి "ఇది మహేశ్వరుడు వ్రాసిన పద్యం, ఆయన పంపగా వచ్చాను. తప్పొప్పుల సంగతి నాకు తెలియదు" అన్నాడు. అతనికి బహుమానం ముట్టకపోగా, అవమానం కూడా జరిగింది

ఆ శివభక్తుడు గుడికి పోయి, జరిగినది త్రినేత్రునికి విన్నవించాడు. ఆ దేవునికి నక్కీరునిపై కోపం వచ్చింది. తొందరగా స్వయంగా రాజాస్థానానికి వచ్చి నక్కీరుని కోపంగా చూస్తూ "నేను చెప్పినది తప్పంటావా?" అని అడిగాడు వచ్చినవాడు త్రినేత్రుడని తెలిసికూడా, నక్కీరుడు, తాను మహాపండితుడననే దురహంకారంతో "మూడు కన్నులతో కాదు. తలచుట్టూ కన్నులు పెట్టుకొని కోపంతో చూచినా తప్పు తప్పే! ఒప్పు ఎలా అవుతుంది?" అన్నాడు. శివుడు "పార్వతి కేశబంధం సహజ పరిమళం గలదే!" అంటూ తన్ను ఎదిరించిన నక్కీరుడు కుష్ఠురోగ పీడితుడగునట్లు శపించాడు.

అప్పుడు నక్కీరుడు తన తప్పు తెలుసుకొని తన తప్పు క్షమించి శాపం మళ్లించాలని త్రినేత్రుని పాదములపై పడి ప్రార్థించాడు. కరుణామయుడగు ఆ దేవుడు "కైలాసాన్ని దర్శించగా, నీ రోగం పోతుంది" అని అనుగ్రహించాడు. నక్కీరుడు పెక్కు దేశాలు తిరిగి, నానావస్థలూ పడి, తుదకు దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తిని దర్శించి శాప విముక్తుడైనాడు

పాండిత్యం కేవలం పనికిరాదు. అహంకారం ఉండకూడదు. వినయం ఉన్నప్పుడే పాండిత్యం రాణిస్తుంది. ★

జీతం తీసుకొన్న మరుక్షణమే మీకు నర్మద ప్రేమాభిమానాలతో పంపుతూ వస్తూంది కదా? ఆమె పంపిన డబ్బులో నెలకు కనీసం రెండు వందలు బ్యాంకులో వేసి వుంచినా గొప్ప మొత్తం జమపడి ఆమె పెళ్లి ఏనాడో ఎంతో ఘనంగా అయివుండేదికదా ?" అంది వహీదా

నాగేశంగారు దుఃఖ వదనం పెట్టారా మాటలకు.

"నా దరిద్రం ... నా అప్పులు నన్నలా చెయ్యనివ్వలేదు ... " అన్నారాయన.

"ఎందుకుంటుంది సర్ దరిద్రం ?? అంతమంది పిల్లల్ని అంత దరిద్రంలో మునిగి తేలుతూ ఎందుకున్నారు మీరు ?? మీరొక స్కూలుకి హెడ్ మాష్టరు మీరిచ్చే క్రమశిక్షణతో పిల్లల్ని వుత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దవలసినవారు మీరు. మీరే ఎనిమిదేసి మంది పిల్లల్ని కంటుంటే ఈ దేశంలో న్యాయం, ధర్మం, నీతిలాంటి వాటికి చోటెలా వుంటుంది సర్ ??"

"నర్మద కూడా అందరిలాంటి వుప్పు

## నీతి

కారం తినే మనిషేననీ, ఆవిడకూ వయసు కోర్కెలూ వుంటాయన్న యోచన మీకెవ్వరికీ లేకపోయిందా? ముప్ఫయ్యేళ్ళు దాటిపోతుంటే ఆమె మాత్రం ఎంతకాలం వొంటరితనాన్ని సహించగలదు చెప్పండి ?" అన్నారు డాక్టర్

అందుకు నమస్కారం పెట్టారు నాగేశంగారు చేతులెత్తి డాక్టర్‌కు ..

"మీరన్నది వాస్తవం అమ్మగారూ! తప్పంతా నాదే ఇంతమంది పిల్లల్ని బాధ్యతారహితంగా కనటం నా మొదటి తప్పు ఎదిగిన అమ్మాయిని యింట్లో వుంచుకుని మొదట కుమారుల పెళ్లికి సమ్మతించటం రెండవ తప్పు. అయితే అందులోకూడా నా స్వార్థం లేకపోలేదు నా కుమారులకు వచ్చిన కట్నకానుకల్ని నేనే యధేచ్ఛగా వాడుకొనేశాను అన్నిటికన్నా పెద్ద తప్పు మా నర్మద పంపుకొంటున్న డబ్బును పొదుపు చేస్తూ దాన్నొక యింటిదాన్ని చెయ్యకపోవడం ... !"

అయిందేదో అయింది. ఇక మేము వెళ్లిపోతున్నాం. మాకూ దానికీ మాత్రం యిక ఎలాంటి సంబంధాలు వుండవని తెలుసుకోండి పదండ్రా — పదండి" అని వెనుదిరిగారాయన.

వాళ్లు అందరుకూడా ఆయనతో తిరిగి చూడకుండా వెళ్లిపోయారు — నీతి నియమాల్ని కాపాడుకుంటున్న ధర్మబద్ధుల్లాగా!

ఆనాటినుండీ నర్మదతో వాళ్ళు పూర్తి తెగతెంపులు చేసుకొన్నారు. నర్మద కూడా తనకెవ్వరూ లేరనుకునే ఖచ్చితంగా వుండిపోయింది. మరి రెండేళ్లు గడిచాయి. సుధీర్ ఇంజనీరింగ్ కోర్స్ పూర్తిచేసుకొన్నాడు. అతడి మామయ్యగారు హైదరాబాదులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో అతడికి వుద్యోగం సంపాదించి పెళ్లి నిశ్చయించారు.

* * *

శుభలేఖతో సుధీర్ వ్రాసిన వుత్తరాన్ని చదివి దుఃఖించకుండా వుండలేకపోయింది నర్మద అందుకే ! ★